ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 135 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 24 ఆగస్ట్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


## అనిల్ అంబానీపై సెబీ వేటు

### సెబీ రూ.25 కోట్ల జరిమానా.. మరో 24 సంస్థలపైనా నిషేధం



ముంబై, ఆగస్ట్ 23 (ప్రభాత ఉదయం): ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీపై మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబీ.. సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. 'రిలయన్స్ హోమ్ ఫైనాన్స్' లో కీలకంగా వ్యవహరించిన మాజీ అధికారులు, మరో 24 సంస్థలకూ నిషేధాన్ని వర్తింపజేస్తున్నట్లు శుక్రవారం వెల్లడించింది. నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.అనిల్ అంబానీపై సెబీ రూ.25 కోట్ల జరిమానా కూడా విధించింది. సెక్యూరిటీ మార్కెట్లతో సంబంధం ఉండే ఎలాంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనొద్దని ఆంక్షలు ..మిగతా 2లో

## కాశ్మీర్ ఎన్నికల్లో పొత్తు పొడుపు

### కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్‌ల సీట్ల షేరింగ్



న్యూఢిల్లీ, ఆగస్ట్ 23 (ప్రభాత ఉదయం): జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. 90 అసెంబ్లీ స్థానాలకు జరిగే ఎన్నికల్లో ఫరూక్ అబ్దుల్లా సారథ్యంలోని నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్పా పార్టీ మధ్య పొత్తు అవగాహన కుదిరింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 18న 24 స్థానాలకు జరిగే తొలివిడత ఎన్నికల్లో 13 స్థానాల్లో నేషనల్ కాన్ఫరెన్స్, 10 స్థానాల్లో కాంగ్రెస్, ఒక స్థానంలో సీపీఎం పోటీ చేయనున్నాయి. 24 సీట్లలో 16 సీట్లు ..మిగతా 2లో

## 370 అధికారణ రద్దుపై ఈ వైఖరేంటి?

### కాంగ్రెస్ తీరును దుయ్యబట్టిన అమిత్ షా



న్యూఢిల్లీ, ఆగస్ట్ 23 (ప్రభాత ఉదయం): జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవడంపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు తీవ్ర విమర్శలు గుప్పించారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎన్నికల మేనిఫెస్టోలో చెబుతున్న కీలకాంశాలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటని నిలదీశారు.కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో పదేపదే ..మిగతా 2లో

## ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్

# బిజీబిజీ

### మల్లికార్జున ఖర్గే, రాహుల్, కేసి వేణుగోపాల్‌తో భేటీ

### మంత్రివర్గ విస్తరణ, పిసిసి చీఫ్ ఎంపికపై చర్చ



న్యూఢిల్లీ,ఆగస్ట్23(ఆర్ఎన్ఎ):ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. శుక్రవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్‌తో తెలంగాణ పీసీసీ ప్రెసిడెంట్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. నూతన పీసీసీ ఎంపిక, క్యాబినెట్ విస్తరణ, వరంగల్లో సభ నిర్వహించే అంశాలపై రాహుల్ గాంధీతో నేతల చర్చించినట్లు తెలుస్తోంది. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతల్లో ఒకరికి పీసీసీ పదవి దక్కే అవకాశం ఉంది. అలాగే క్యాబినెట్ విస్తరణలో పలు సామాజిక వర్గాలను తీసుకునే అంశంపైనా చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ నెలలోనే వరంగలలో సభ పెట్టే యోచనలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సభకు రాహుల్ గాంధీ రావాలని నేతలు కోరనున్నారు. సీఎం దక్షిణ తెలంగాణకి చెందిన వ్యక్తి కావడంతో ఉత్తర తెలంగాణ నేతకి పీసీసీ చీఫ్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని సమాచారం. సీఎం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలకే పీసీసీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల నుంచి ఒక్కో పేరుతో షార్ట్ లిస్ట్ సిద్ధం చేసినట్టు సమాచారం. ఎస్సీ సామాజికవర్గం నుంచి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్.. ఎస్టీ సామాజిక వర్గం నుంచి బలరాం నాయక్.. బీసీ సామాజిక వర్గం నుంచి మధు యాష్కీ పీసీసీ చీఫ్ రేసులోకి వచ్చారు. మరి వీరిలో ఎవరికి పదవి దక్కుతుందో చూడాలి. దాదాపుగా నేడు అధిష్టానం ఖరారు చేస్తుందని అంతా భావిస్తున్నారు.అలాగే కేబినెట్ విస్తరణపై కూడా అధిష్టానంతో చర్చిస్తున్న నేపథ్యంలో... తాజాగా మంత్రి మండలిలోకి మరో నలుగురిని తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మంత్రి పదవులను ఆశిస్తున్న వారి జాబితా అయితే చాలా పెద్దగానే ఉంది. మంత్రి పదవులను ఆశిస్తున్న వారిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, శ్రీహరి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బాలునాయక్, రామచంద్రనాయక్ తదితరులున్నారు. కొత్తగా కోదండరామ్ ఎమ్మెల్సీ కావడంతో ఆయనకు కూడా అవకాశం ఉందని అంటున్నారు.

## టీ ఫైబర్‌కు వడ్డీలేని రుణం ఇవ్వండి

రూ.1779 కోట్ల మేర వడ్డీ లేని రుణం.. కేంద్రమంత్రి సింధియాను కోరిన సీఎం రేవంత్ 2



### దౌత్య మార్గాల ద్వారా రష్యా-ఉక్రెయిన్

## వివాద పరిష్కారం

### ఇరు దేశాలు కలసి సంప్రదింపులు జరపాలి

### అందుకు భారత్ సహకించేందుకు సిద్ధం

### ఉక్రెయిన్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి

### ఇరు దేశాల మధ్య పలు ఒప్పందాలపై సంతకాలు

కీవ్, ఆగస్ట్23 ఆగస్ట్ 23 (ప్రభాత ఉదయం): ఉక్రెయిన్-రష్యా మధ్య నెలకొన్న వివాదాన్ని చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఇరు దేశాలు సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇందుకోసం అన్నివిధాలా సహాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. యుద్ధం కొనసాగుతోన్న వేళ ఉక్రెయిన్‌లో పర్యటించిన ప్రధాని మోదీ.. ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో అనేక విషయాలపై చర్చించినట్లు తెలిపింది. ఈ ప్రాంతంలో శాంతి నెలకొల్పేందుకు భాగస్వామ్య పక్షాల మధ్య వాస్తవిక సంప్రదింపులు అవసరమని పునరుద్ఘాటించినట్లు పేర్కొంది. మోదీ ఉక్రెయిన్ పర్యటన చరిత్రాత్మకమన్న విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఇక్కడ సాధ్యమైనంత త్వరగా శాంతి నెలకొల్పేందుకు అన్ని విధాలుగా సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉందని అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మోదీ స్పష్టం చేశారని అన్నారు. భేటీ సందర్భంగా సైనిక స్థితిగతులు, ..మిగతా 2లో



## ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు మేం సిద్ధం

### తెలంగాణలో జాతీయ క్రీడకు అవకాశం

### గతంలో నిర్వహించిన అనుభవం ఉంది

### కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయతో సీఎం రేవంత్

న్యూఢిల్లీ, ఆగస్ట్ 23 (ప్రభాత ఉదయం): ఒలింపిక్స్, ఆసియన్, కామన్‌వెల్త్ గేమ్స్ వంటి జాతీయ, అంతర్జాతీయ క్రీడలు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రి మనుసుఖ్ మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు హైదరాబాద్ ను వేదిక చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి మనుసుఖ్ మాండవీయాను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి సీఎం భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు తెలంగాణలో ఉన్నాయని కేంద్ర మంత్రి ..మిగతా 2లో

## రుణమాఫీపై కావాలనే బీఆర్ఎస్ యాగీ




### గతంలో లాగా అప్పులు చేసి పెట్టడం లేదు

### కేసీఆర్ ప్రభుత్వంలా మోసం చేయట్లేదు

### తన ఫామ్‌హౌజ్ అక్రమమైతే కూల్చేయవచ్చు

### మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ఆగస్ట్ 23 (ప్రభాత ఉదయం): ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలు అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్నప్పటికీ హామీలు అమలు చేశామన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన విరీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటికి రాష్ట్రం రూ.7.19 లక్షల కోట్ల అప్పుల్లో ఉందన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పి కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. మేం ఇతర ఖర్చులన్నీ తగ్గించుకొని ప్రజలకు రుణమాఫీ చేశాం. ఇప్పటికే 22 లక్షలమంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణలు మాఫీ చేశాం. దేశంలో ఏ రాష్ట్రం కూడా చేయని విధంగా రుణమాఫీ చేశాం. ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు జమయ్యాయి. మిగిలిన రైతుల ఖాతాల్లో మరో రూ.12 వేల కోట్లు త్వరలోనే వేస్తాం. గత కేసీఆర్ ప్రభుత్వంలా మేం మోసం చేయట్లేదు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను రెండుసార్లు మోసం ..మిగతా 2లో

## నేపాల్‌లో నదిలోకి దూసుకెళ్లిన బస్సు

### 14 మంది భారతీయ పర్యాటకుల మృతి

ఖాట్మండ్, ఆగస్ట్ 23 (ప్రభాత ఉదయం): నేపాల్‌లో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారత పర్యటకులు ప్రయాణిస్తున్న ఓ బస్సు నదిలోకి దూసుకెళ్లింది. తనాహున్ జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులున్నారు. వీరంతా భారతీయులే. వీరిలో ..మిగతా 2లో





### మా సహనాన్ని పరీక్షిస్తే..

## చర్యకు ప్రతిచర్య తప్పదు

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించిన కేటీఆర్

హైదరాబాద్, ఆగస్ట్ 23 (ప్రభాత ఉదయం): మా సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య తప్పదు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని కేటీఆర్ సూచించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల దాడులు, పోలీసు నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్ర డీజీపీని కేటీఆర్, సీనియర్ నాయకులు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నిన్న ఒక్క రోజే రెండు ఉదంతాలు చోటు చేసుకున్నాయి. వాటికి సంబంధించి ఆధారాలతో సహా డీజీపీకి ఫిర్యాదు చేశాం. విద్యార్థి నాయకుడు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా తిరుమలగిరిలో రైతు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టాం. 50 మంది ..మిగతా 2లో

# మా సహనాన్ని పరీక్షిస్తే.. చర్యకు ప్రతిచర్య తప్పదు

**మొదటి పేజీ తరువాయి...**

కాంగ్రెస్ గుండాలు, తాగిన మత్తులో ఆకస్మికంగా రాళ్లు, గుడ్లు, సుతిలి బాంబులతో దాడి చేశారు. మా వాళ్లు తిరగబడి ఉంటే ఆ 50 మంది కాంగ్రెస్ మూకలు ఒక్కరు కూడా మిగిలేవారు కాదు. కానీ శాంతియుతంగా మేము నిరసన తెలుపాలని భావించాం. అందుకే ఎలాంటి ప్రతిఘటనకు పాల్పడలేదు. పోలీసులే మా నిరసన దీక్షకు సంబంధించిన టెంట్ కూల్చేయటం ఆశ్చర్యం కలిగించింది అని కేటీఆర్ తెలిపారు. నిన్న ఇద్దరు మహిళ జర్నలిస్టులు సీఎం సొంత ఊరు కొండారెడ్డిపల్లికి పోయారు. వాళ్ల మీద కాంగ్రెస్ గుండాలు అసభ్యకరంగా దాడి చేశారు. వాళ్లేమైనా ముఖ్యమంత్రి లాగా బజారు బాష మాట్లాడారా? లాగుల తొండలు జొర్రకొడతాం, చెట్టుకు కట్టేసి కొడతాం అన్నారా? రుణమాఫీ అయ్యిందా? లేదా అని తెలుసుకోవటానికి వెళ్లారు. వారిపైన కూడా కాంగ్రెస్ చిల్లరగాళ్లు దాడి చేశారు. కాంగ్రెస్ గుండాలు వారిని వెల్దండ పోలీస్ స్టేషన్ వరకు వెంబడించారు. ఆ ఆడబిడ్డలు ఏం తప్పు చేశారు? వారికి సీఎం క్షమాపణం చెప్పాలి. నీ బండారం బయట పెట్టినందుకా? వారి మీద దాడి చేయించవ్. అంతే కాకుండా వాళ్ల మీద నికృష్టమైన భాషలో సోషల్ మీడియాలో కాంగ్రెస్ చిల్లర మనుషులు ప్రచారాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో వాస్తవాలను ప్రజల్లోకి పోయి సమాధానం చెప్పలేని దద్దమ్మ ఈ సీఎం రేవంత్ రెడ్డి. రుణమాఫీపై ఏ ఊరికైనా వెళ్దాం రా అని మేము సవాల్ చేస్తే రాలేదు. కానీ ఢిల్లీకి 20 సార్లు పోయిండు. క్షేత్రంలో తిరగాల్సిన సీఎం%ఔ%ఢిల్లీ చుట్టు చక్కర్లు కొడుతున్నారు. సీఎంకు దమ్ముంటే నువ్వు ఏ ఊరికి పోదామో చెప్పు. అక్కడికి వెళ్లి రుణమాఫీ అయ్యిందా అనే విషయాన్ని అడుగుదాం. ఎక్కడ కూడా చారాణ రుణమాఫీ కాలేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మనం పోలీసులను, వ్యవసాయ అధికారులను తప్పు బట్టాల్సిన పని లేదు. తప్పు ముఖ్యమంత్రిది, చేతకాని సన్నాసి సీఎందే. అయితే పోలీసుల మీద మాకు సానుభూతి ఉంది. కానీ కొంత మంది పోలీసులు మాత్రం అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు అది మంచిది కాదు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కూడా బెదిరింపులకు పాల్పడుతున్నారు. అత్యుత్సాహం ప్రదర్శించవద్దు. అధికారం మారుతుంది. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులకు సూచిస్తున్నా. తిరుమలగిరి ఘటనలో దాడి చేసిన వారిపై కేసులు పెట్టి అరెస్ట్ చేయాలి. మహిళా జర్నలిస్టులపై దాడులు చేసిన వారిపై కూడా కేసులు పెట్టి అరెస్ట్ చేయాలి. జర్నలిస్టులకే రక్షణ లేకపోతే%ఔ%రాష్ట్రంలో సామాన్య పౌరుల పరిస్థితి ఏందీ? అని కేటీఆర్ నిలదీశారు. మంచిర్యాలలో ఎమ్మెల్యే కారణంగా మా నాయకుడు గొంతు కోసుకున్నాడు. మొత్తంగా వ్యవస్థలను అడ్డం పెట్టుకొని ఈ ముఖ్యమంత్రి అధికారం చెలాయించాలనుకుంటే అంతకన్నా మూరత్వం మరొకటి ఉండదు. హైదరాబాద్‌లో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయి. నెల రోజుల్లో 28 హత్యలు అనే వార్తలు వస్తున్నాయి. ఈ నగరానికి ఏమైంది అంటూ సీఎంకు దన్నుగా నిలిచిన పత్రికలే వార్తలు రాస్తున్నాయి. పోలీసు యంత్రాంగం మీద మాకు సానుభూతి ఉంది. మిమ్మల్ని అడ్డం పెట్టుకొని సీఎం అధికారం చెలాయిస్తున్నాడు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కూడా మా పార్టీ యువకులను వేధిస్తున్నారు. ఇంకా ఇలాగే కొనసాగితే మా నుంచి ప్రతిఘటన కూడా తప్పదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినవద్దనే మేము ఇప్పటి వరకు



ఊరుకుంటున్నాం. మా సహనాన్ని, చేతగాని తనం అనుకోవద్దు. మేము ప్రతిఘటిస్తే అప్పుడు మమ్మల్ని నిందించవద్దు. కొంతమంది పోలీసులు మంత్రుల బర్త్ డే కార్యక్రమాల్లో పరవశించి పోతున్నారు. డీజీపీకి ఇలాంటి పోలీసుల మీద చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాం. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్న అన్ని నిర్మాణాలను కూల్చండి. పొంగులేటి, వివేక్, కేవీపీ, మధుయాష్కీ లాంటి నేతల భవనాలను కూల్చేసి ఆ తర్వాత సామాన్యుల భవనాలను కూల్చేయండి అని కేటీఆర్ సూచించారు.



## ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025కు మేం సిద్ధం

**మొదటి పేజీ తరువాయి...**

మాండవీయకు తెలిపారు. హైదరాబాద్‌లోని స్టేడియాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈత కొలనులు, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాలు, సింథటిక్ అథెటిక్ ట్రాక్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్స్, స్కేటింగ్ ట్రాక్స్, వాటర్ స్పోర్ట్స్, ఇతర క్రీడలకు సంబంధించీ వసతులు ఉన్నాయని సీఎం వివరించారు. 2002లో నేషనల్ గేమ్స్, 2003లో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007లో ప్రపంచ మిలటరీ గేమ్స్ హైదరాబాద్ వేదికగా జరిగిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. తెలంగాణలో యువత క్రీడా నైపుణ్యాల వెలికితీసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్పోర్ట్స్ యూనివర్సిటీల్లో క్రీడలకు సంబంధించిన అన్నీ రకాల శిక్షణ, పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయనకు చెప్పారు. విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అవసరమైన ఆర్థికసాయం అందజేయాలని మాండవీయను కోరారు. క్రీడా వసతుల అభివృద్ధి కోసం ఖేలో ఇండియా పథకం కింద విడుదల చేసే నిధుల మొత్తాన్ని తెలంగాణకు పెంచాలని విన్నవించారు. జీఎంసీ బాలయోగి స్టేడియం, షూటింగ్ రేంజ్, ఎల్బీ స్టేడియం, హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్, సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం అభివృద్ధికి సమర్పించిన డీపీఆర్‌లను ఆమోదించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## కాశ్మీర్ ఎన్నికల్లో పొత్తు పొడుపు

**మొదటి పేజీ తరువాయి...**

కశ్మీర్‌లో ఉండగా, 8 సీట్లు జమ్మూలో ఉన్నాయి. ఫరూక్ అబ్దుల్లా నివాసంలో ఆయనతో లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సమావేశమయ్యారు. అనంతరం సీట్ల షేరింగ్‌పై తాజా ప్రకటన వెలువడిరది. నేషనల్ కాన్ఫరెన్స్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 12 కీలక హామీలు ఉన్నాయి. వాటిలో 370 అధికరణ పునరుద్ధరణ, జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించడం, 2000లో అప్పటి అసెంబ్లీలో ఆమోదించిన అటానమీ రిజల్యూషన్ అమలు వంటివి ఉన్నాయి. నేషనల్ కాన్ఫరెన్స్%-%కాంగ్రెస్ పొత్తు ప్రకటనను సీపీఎం నేత తరిగామి స్వాగతించారు. 2019లో 370వ అధికరణను రద్దు చేయడం,రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడంతో తలెత్తిన పరిస్థితులు, ఎదురవతున్న సవాళ్ల నేపథ్యంలో ఎన్నికల ముందు పొత్తు అనివార్యమని అన్నారు. జమ్మూకశ్మీర్ ప్రజల భావోద్వేగాలకు అనుగుణంగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు 'ఇండియా' కూటమి తొలి ప్రాధాన్యత ఇస్తుందని రాహుల్ గాంధీ తెలిపారు. జమ్మూకశ్మీర్, లఢక్ ప్రాంత వాసులు తమ ప్రజాస్వామిక హక్కులను తిరిగి పొందేలా చేయడమే తమ పార్టీ ఉద్దేశ్యమని అన్నారు.

## 370 అధికారణ రద్దుపై ఈ వైఖరేంటి?

**మొదటి పేజీ తరువాయి...**

దేశ సమైక్యత, భద్రతను ప్రమాదంలోకి నెట్టేస్తోంది. అబ్దుల్లా కుటుంబ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌తో జమ్మూకశ్మీర్‌లో పొత్తు పెట్టుకోవడం ద్వారా మరోదారి ఆ పార్టీ దురుద్దేశం బయటపడిరదని అమిత్‌షా శుక్రవారంనాడు ఒక ట్వీట్‌లో పేర్కన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీకి 10 ప్రశ్నలు గుప్పించారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక జెండా ఉండాలనే నేషనల్ కాన్ఫరెన్స్ వాగ్దానానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా? అని అమిత్‌షా ప్రశ్నించారు. 370వ అధికరణ, 35ఎను పునరుద్ధరిస్తామని ఎన్‌సీ గట్టిగా చెబుతోందని, కాంగ్రెస్ పార్టీ ఈ చర్యను సమర్థిస్తుందా? జమ్మూకశ్మీర్‌ను తిరిగి ఉగ్రవాదం, అంశాతి వైపు నెట్టేయాలనుకుంటోందా? అని మరో సూటి ప్రశ్న వేశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను రద్దు చేస్తూ బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 2019లో కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రత, సమగ్రతకు ఈ చర్య తప్పనిసరి అని పేర్కొంది. పాకిస్థాన్‌తో చర్చలు జరపడంపై కాంగ్రెస్-ఎన్‌పీ కూటమి వైఖరిని కూడా అమిత్‌షా తన పోస్ట్‌లో ప్రశ్నించారు. ఇది జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడమే అవుతుందన్నారు. పాకిస్థాన్‌తో 'ఎల్ఓసీ ట్రేడ్'ను ప్రారంభించాలని నేషనల్ కాన్ఫరెన్స్ తీసుకున్న నిర్ణయానికి కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ మద్దతిస్తారా? అని అమిత్‌షా మరో ప్రశ్న వేశారు. ఇందువల్ల సరిహద్దు?ల వెంబడి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని మరింత ప్రోత్సహించినట్టు అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ వ్యతిరేక విధానాన్ని అవలంభిస్తోందని కూడా అమిత్‌షా ఆరోపించారు. దళితులు, గుజ్జర్లు, బకర్‌వాల్స్, పహాడి కమ్యూనిటీలకు రిజర్వేషన్లు స్వస్తి చెబుతామని ఎన్‌సీ వాగ్దానం చేసిందన్నారు. జమ్మూకశ్మీర్‌లో శంకరాచార్య హిల్, హరి హిల్స్ వంటి పేర్లను ఇస్లామిక్ పేర్లతో పాపులర్ చేస్తుండటంపై కాంగ్రెస్ పార్టీ వైఖరేమిటని కూడా అమిత్‌షా ప్రశ్నించారు. కాగా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతల్లో సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న జరుగనున్నాయి. అక్టోబర్ 4న ఫలితాలు ప్రకటిస్తారు.





## టీ ఫైబర్‌కు వడ్డీలేని రుణం ఇవ్వండి

న్యూఢిల్లీ, ఆగస్ట్ 23 (ప్రభాత ఉదయం): టీ ఫైబబైర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్ 3గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌ను ఆమోదించాలని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్ర టెలికం, కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో భేటీ అయ్యారు. ఆప్టికల్ ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు నెట్‌వర్క్ కల్పించడమే టీ ఫైబర్ లక్ష్యమని కేంద్ర మంత్రికి వివరించారు. 65,000 ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించడమే ప్రధాన ఉద్ధేశమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల గృహాలకు, పట్టణ ప్రాంతాల్లో 30 లక్షల గృహాలకు నెలకు కేవలం రూ.300కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ -ఎడ్యుకేషన్ సేవలు అందించడం టీ ఫైబర్ లక్ష్యమని చెప్పారు. టీ ఫైబర్ అమలుకుగానూ జాతీయ ఆప్టికల్ ÷బైర్ నెట్ వర్క్ (ఎన్ఎఫ్ఓఎన్) మొదటి దశ మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరగా అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఎఫ్ఓఎన్ మొదటి దశ నుంచి భారత్ నెట్ మూడో దశకు మార్చడానికి తెలంగాణ గవర్నమెంట్ పంపించిన డీపీఆర్‌ను ఆమోదించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న భారత్ నెట్ ఉద్యమి ప్రోత్సాహక పథకాన్ని టీ ఫైబర్ కు వర్తింపజేయాలన్నారు. అదే విధంగా.. టీ ఫైబర్ ఇంప్లిమెంట్‌కు రూ.1779 కోట్ల మేర వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాన్ని ఇవ్వాలని ఈ సందర్భంగా జ్యోతిరాదిత్యా సింధియాకు సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు.

## దౌత్య మార్గాల ద్వారా రష్యా-ఉక్రెయిన్ వివాద పరిష్కారం

**మొదటి పేజీ తరువాయి...**

ఆహార, ఇంధన భద్రతతో పాటు శాంతిని నెలకొల్పే మార్గాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారని అన్నారు. మరోవైపు, గ్లోబల్ పీస్ సమ్మిట్‌లో తన భాగస్వామ్యాన్ని కొనసాగించాలని భారత్‌ను ఉక్రెయిన్ కోరినట్లు చెప్పారు. 'సమస్య పరిష్కారం కోసం ఇరుపక్షాలు పరస్పరం చర్చించుకోవాల్సిన అవసరముందనే భారత్ అభిప్రాయమని' విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా సహకారం అందించుకునేందుకు ఇరువురు నేతలు తమ సంసిద్ధతను వ్యక్తం చేశారని చెప్పారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడి పుతిన్‌తో జుల్కైలో మోదీ జరిపిన చర్చల వివరాలను జెలెన్స్కీకి వివరించారని అన్నారు. జెలెన్స్కీతో భేటీ సందర్భంగా ఇరు దేశాల మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరినట్లు భారత ప్రభుత్వం వెల్లడిరచింది. వ్యవసాయం, ఆరోగ్యం, సంస్కృతి, మానవతా సాయం అంశాలపై పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు వాణిజ్యం, ఆర్థిక అంశాలు, రక్షణ రంగం, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం, విద్య అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారని, ఉక్రెయిన్‌లో యుద్ధానికి సంబంధించే ఎక్కువ మాట్లాడుకున్నట్లు తెలిపింది.

## అనిల్ అంబానీపై సెబీ వేటు

**మొదటి పేజీ తరువాయి...**

విధించింది. ఏ నమోదిత కంపెనీ, సెబీలో రిజిస్టర్ అయిన మధ్యవర్తిత్వ సంస్థల్లో డైరెక్టర్ సహా ఎలాంటి కీలక పదవుల్లో ఉండొద్దని ఆదేశించింది. మరోవైపు రిలయన్స్ హోమ్ ÷నాన్స్‌ను సైతం సెక్యూరిటీ మార్కెట్ల నుంచి ఆర్నెళ్ల పాటు నిషేధించింది. రూ.6 లక్షల జరిమానా కూడా విధించింది. అనిల్ అంబానీ తన అనుబంధ సంస్థలకు రుణాల రూపంలో ఆర్‌హెచ్ఎఫ్ఎల్ నిధులను మళ్లించారని సెబీ తమ నివేదికలో ఆరోపించింది. అందుకోసం కంపెనీకి చెందిన కీలక నిర్వహణాధికారులతో కలిసి కుట్ర పన్నారని పేర్కొంది. ఆర్ఎఫ్‌హెచ్ఎల్ డైరెక్టర్ల బోర్డు నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ.. వాటిని యాజమాన్యం బేఖాతరు చేసినట్లు తెలిపింది. అనిల్ ప్రభావంతో కీలక అధికారులు కావాలనే నిబంధనలను అతిక్రమించారని ఆరోపించింది. ఇతర సంస్థలు నిధుల గ్రహీతలుగా లేదా మళ్లింపునకు మధ్యవర్తిగా వ్యవహరించాయని సెబీ తెలిపింది. ఈ రుణాలు పొందిన చాలా కంపెనీలు తిరిగి చెల్లించటంలో విఫలమయ్యాయని వివరించింది. ఫలితంగా ఆర్ఎఫ్‌హెచ్ఎల్ దివాలా తీసి ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం పరిష్కార ప్రణాళికకు వెళ్లాల్సివచ్చిందని పేర్కొంది. తద్వారా పబ్లిక్ షేర్‌హోల్డర్ల పరిస్థితి దుర్భరంగా మారిందని వివరించింది. ఉదాహరణకు 2018లో కంపెనీ షేరు ధర రూ.59.60 వద్ద ఉందని తెలిపింది. 2020 నాటికి కంపెనీ మోసం బయటకు రావడం, నిధులు అడుగంటిపోవటంతో షేరు విలువ రూ.0.75కు పడిపోయినట్లు గుర్తుచేసింది. ఇప్పటికీ తొమ్మిది లక్షల మంది వాటాదారులు నష్టాలతో కొనసాగుతున్నారని వివరించింది. అనిల్ అంబానీతో పాటు మరికొందరు కీలక అధికారులపైనా సెబీ భారీ జరిమానా విధించింది. మరికొన్ని సంస్థలపై రూ.25 కోట్ల అపరాధ రుసుము చెల్లింపునకు ఆదేశించింది. అక్రమంగా రుణాలు పొందడం లేదా రుణాలు జారీ అయ్యేందుకు సహకరించినందుకుగానూ వాటిపై చర్యలు తీసుకుంది. 2022లోనూ సెబీ వీరందరిపై నిషేధం విధించడం గమనార్హం.

## రుణమాఫీపై కావాలనే బీఆర్ఎస్ యాగీ

**మొదటి పేజీ తరువాయి...**

చేసింది. రూ.లక్ష రుణమాఫీ విడతల వారీగా చేస్తామని చెప్పి ఐదేళ్లలో కూడా చేయకుండా.. ఎన్నికల ముందు కొందరికే రుణమాఫీ చేశారు. చేసిన మంచి పనిని కూడా మేం ప్రచారం చేసుకోలేదు. గత ప్రభుత్వంలా ప్రచారం కోసం రూ.వేల కోట్లు వృథా చేయడం లేదని అన్నారు. ఉచిత విద్యుత్ కోసం రూ.42 లక్షల దరఖాస్తులు మాత్రమే సరిగా ఉన్నట్లు గుర్తించాం. తప్పులు సవరించి మరో 7 లక్షల మందికిపైగా ఉచిత విద్యుత్ వర్తింప చేస్తున్నాం. ఉచిత కరెంట్, గ్యాస్ రాయితీ లబ్దిదారుల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. దరఖాస్తుల్లో తప్పులు సవరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. వ్యవసాయ రుణం రూ.2 లక్షలకు పైగా ఉన్నవారి ఖాతాల్లో నిధులు వేయలేదు. రూ.2 లక్షలకు పైన ఉన్న మొత్తాన్ని చెల్లించాలని రైతులకు సూచించాం. ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని మేం పదే పదే చెప్పాం. దానిని దృష్టిలో ఉంచుకొని భారాస నాయకులు విమర్శలు చేస్తున్నారు. 18 రాష్ట్రాల రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి.. కొత్త ఆర్వోఆర్ తీసుకొస్తున్నాం. తెలంగాణ ఆర్వోఆర్.. దేశానికే మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. హైడ్రాను మంచి ఉద్దేశంతోనే తెచ్చాం. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలోని నిర్మాణాలకు అనుమతించేది లేదు. అలాంటి కట్టడాలను కూల్చివేస్తున్నాం. అవన్నీ గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్మాణాలు. హిమయత్ సాగర్ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్ పరిధిలో నా ఫామ్‌హౌజ్ ఉందని భారాస విరిడియా బురద జల్లుతోంది. కేటీఆర్, హరీశ్‌రావుకు సవాల్ చేస్తున్నా.. నా ఇల్లు అక్రమంగా ఉంటే.. వెంటనే కూల్చివేయాలని హైడ్రా కమిషనర్‌ను ఆదేశిస్తున్నా. మా అధికారులకు బదులు విరీరే వెళ్లి కొలవండి. అక్రమం అని తేలితే.. కూల్చేయండని పొంగులేటి అన్నారు.

## నేపాల్‌లో నదిలోకి దూసుకెళ్లిన బస్సు

**మొదటి పేజీ తరువాయి...**

14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నంబరు ప్లేట్‌తో ఉన్న ఓ ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్ లోని పొఖారా నుంచి కాఠ్‌మాండూ వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడిరచారు. కొండల ప్రాంతంలో అదుపు తప్పి మర్స్యాంగ్డి నదిలో పడిపోయింది. ఈ సమాచారమందుకున్న ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల్లో ఇప్పటివరకు 16 మందిని కాపాడగా.. మరో 14 మంది మృతదేహాలను గుర్తించినట్లు స్థానిక విరిడియా కథనాలు వెల్లడిరచాయి. గల్లంత్కెన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ రిలీఫ్ కమిషనర్ స్పందించారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జూన్‌లోనూ నేపాల్ లో ఇలాంటి దుర్ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటంతో రెండు బస్సులు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో ఏడుగురు భారతీయులు సహా 60 మందికి పైగా ప్రయాణికులు గల్లంతయ్యారు.

## నేషనల్ కాన్ఫరెన్స్‌తో కాంగ్రెస్ పొత్తు

**మొదటి పేజీ తరువాయి...**

దేశ సమైక్యత, భద్రతను ప్రమాదంలోకి నెట్టేస్తోంది. అబ్దుల్లా కుటుంబ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్‌తో జమ్మూకశ్మీర్‌లో పొత్తు పెట్టుకోవడం ద్వారా మరోదారి ఆ పార్టీ దురుద్దేశం బయటపడిందని అమిత్‌షా శుక్రవారంనాడు ఒక ట్వీట్‌లో పేర్కన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీకి 10 ప్రశ్నలు గుప్పించారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక జెండా ఉండాలనే నేషనల్ కాన్ఫరెన్స్ వాగ్దానానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందా? అని అమిత్‌షా ప్రశ్నించారు. 370వ అధికరణ, 35ఎను పునరుద్ధరిస్తామని ఎన్‌సీ గట్టిగా చెబుతోందని, కాంగ్రెస్ పార్టీ ఈ చర్యను సమర్థిస్తుందా? జమ్మూకశ్మీర్‌ను తిరిగి ఉగ్రవాదం, అంశాతి వైపు నెట్టేయాలనుకుంటోందా? అని మరో సూటి ప్రశ్న వేశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను రద్దు చేస్తూ బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 2019లో కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రత, సమగ్రతకు ఈ చర్య తప్పనిసరి అని పేర్కొంది. పాకిస్థాన్‌తో చర్చలు జరపడంపై కాంగ్రెస్-ఎన్‌పీ కూటమి వైఖరిని కూడా అమిత్‌షా తన పోస్ట్‌లో ప్రశ్నించారు. ఇది జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడమే అవుతుందన్నారు. పాకిస్థాన్‌తో 'ఎల్ఓసీ ట్రేడ్'ను ప్రారంభించాలని నేషనల్ కాన్ఫరెన్స్ తీసుకున్న నిర్ణయానికి కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ మద్దతిస్తారా? అని అమిత్‌షా మరో ప్రశ్న వేశారు. ఇందువల్ల సరిహద్దు?ల వెంబడి పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని మరింత ప్రోత్సహించినట్టు అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ వ్యతిరేక విధానాన్ని అవలంభిస్తోందని కూడా అమిత్‌షా ఆరోపించారు. దళితులు, గుజ్జర్లు, బకర్‌వాల్స్, పహాడి కమ్యూనిటీలకు రిజర్వేషన్లు స్వస్తి చెబుతామని ఎన్‌సీ వాగ్దానం చేసిందన్నారు. జమ్మూకశ్మీర్‌లో శంకరాచార్య హిల్, హరి హిల్స్ వంటి పేర్లను ఇస్లామిక్ పేర్లతో పాపులర్ చేస్తుండటంపై కాంగ్రెస్ పార్టీ వైఖరేమిటని కూడా అమిత్‌షా ప్రశ్నించారు. కాగా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతల్లో సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న జరుగనున్నాయి. అక్టోబర్ 4న ఫలితాలు ప్రకటిస్తారు.





రాజేంద్రనగర్ లోని వెటర్నరీ కళాశాల ముందు నిరసన వ్యక్తం చేస్తున్న పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం టీచింగ్, నాన్ టీచింగ్ సెంట్రల్ యూనియన్ నాయకులు

## కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

బుద్వేల్, ఆగస్టు23(ప్రభాత ఉదయం): నూతన రాష్ట్రంలో 2014 ఆగస్టు 23 న జీవో 28 ద్వారా గత ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తూ అగ్రిమెంట్ చేసుకున్న రోజుకు నిరసనగా ఉద్యోగులు శుక్రవారం వ్యవసాయ విశ్వవిద్యాలయం లో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఆగష్టు 23 తేదీన ఉద్యోగుల పాలిట చీకటి రోజుగా భావించి బ్లాక్ డే గా జరుపుకోవాలని సెంట్రల్ సీపీఎస్ కమిటీ పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. వర్సిటీ పరిపాలన భవనంలో వర్సిటీ సీపీఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.పరమేశ్వర్ , సీపీఎస్ ఉద్యోగుల ఈ నిరసన జరిగింది. జీవో 28 ప్రతులను దగ్ధం చేసి , ఉద్యోగ , ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేసారు . ఈ నేపథ్యంలో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం వారి ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ ను ఇవ్వాలని ఉద్యోగ , ఉపాధ్యాయులు డిమాండ్ చేసారు . ఈ కార్యక్రమంలో టీచింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ బి. విద్యాసాగర్, నాన్-టీచింగ్ ప్రెసిడెంట్ ఎం. శ్రీనివాస్ యాదవ్ , సీపీఎస్ సెంట్రల్ కమిటీ మెంబెర్ డాక్టర్ జె. సురేష్ , .కిరణ్ , సుమలత , కవిత అయేషా, మీనాక్షి, జహంగీర్, మాధురి , రేణుక, నరేందర్, విజయ్ , .శ్రీధర్,పార్వతి , హుస్సేన్ , ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

**వెటర్నరీ విశ్వవిద్యాలయం లో....**

నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాజేంద్రనగర్ వెటర్నరీ కళాశాల గేటు ముందు బోధన, బోధ నేతర ఉద్యోగులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. మెడికల్ రీయంబర్స్మెంట్ కోసం ప్రభుత్వంలో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. మెరుగైన ఫిట్‌మెంట్‌తో కూడిన పి ఆర్ సి ప్రకటించాలన్నారు . పెండింగ్ లో ఉన్న కరువు భత్యం నాలుగు డీఏలను విడుదల చేయాలని కోరారు. దినసరి కార్మికులు, టైం స్కేల్ వర్కర్స్ ను పర్మనెంట్ చేయాలని కోరారు. ఉద్యోగ పెన్షనర్లకు ఆదాయ పన్ను పరిమితిని పెంచేటట్లు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ, నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండిం షర్ఫుద్దీన్, ప్రధాన కార్యదర్శి పి. సుదర్శన్ నాయకులు టి అంజయ్య, జి అంజి, డి నిరంజన్ , రమ, సి మధుసూదన్ , ఎన్. ఆంజనేయులు, టి నరసింహ బి జంగయ్య, మోహన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం లో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

## రాజేంద్రనగర్ శ్రీ మాతా పోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో

# కవి, రచయిత, గాయకుడు మన్నె మహాత్మా రావుకు సన్మానం



మన్నె మహాత్మారావును సన్మానిస్తున్న రాజేంద్రనగర్ శ్రీ మాతా పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు



మాట్లాడుతున్న మన్నె మహాత్మా రావు

బుద్వేల్, ఆగస్టు23(ప్రభాత ఉదయం): కవి, రచయిత, గాయకుడు మన్నె మహాత్మా రావు ను గురువారం రాత్రి రాజేంద్రనగర్ శ్రీ మాతా పోచమ్మ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు దుంబాల ఉమా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో రాజేంద్రనగర్, బుద్వేల్, భవాని కాలనీ, డైరీ ఫార్మ్, అత్తాపూర్ తదితర బస్తీల నుంచి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మన్నె మహాత్మా రావు ఇటీవల కాలంలో 12 ఆధ్యాత్మిక పుస్తకాలను రచించారు. వాటిలో లలిత సహస్రనామ స్తోత్రం, విష్ణు సహస్రనామ స్తోత్రం, లలిత త్రిష ది, హనుమాన్ చాలీసా, సుందవాకాండ లక్ష్మి అష్టోత్తరం , వెంకటేశ్వర సుప్రభాతం , మంత్రపుష్పం శ్రీరామరక్ష స్తోత్రం, రుద్ర నమక చమకం, లింగాష్టకం, శివ తత్వ భువన సారం ప్రముఖ మైనవి. మన్నె మహాత్మారావు చిన్ననాటి నుంచే ఆధ్యాత్మిక భావం కలిగిన వ్యక్తిగా పేరుగాంచారు. శ్రీ రాఘవేంద్ర స్వామి జీవిత చరిత్ర , శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్రలలో ఆయన నటించి కిస్మత్ పూర్, రాజేంద్రనగర్ పరిసర బస్తీల ప్రజల మన్ననలు పొందుకున్నారు. మహాత్మాగావ్ శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో పాడే అనేక పాటలను రచించారు భజనలు ఆధ్యాత్మిక గీతాలను ఆయన రచించి పాడారు ఇటీవల కాలంలో ఆయన హిందూ ధర్మాన్ని రక్షిస్తూ అనేక ఆధ్యాత్మిక పుస్తకాలను కూడా రచించారు ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ మాతా పోచమ్మ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మన్నె మహాత్మారావు మాట్లాడుతూ, హిందూ ధర్మంలో ఉన్నటువంటి దేవతలు, పండుగల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండడం మంచిదన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక పుస్తకాలను పఠనం చేయడం ద్వారా అనేక విషయాలు తెలుసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. చిన్నారులు సెల్ ఫోన్ లను చేత పట్టుకొని సమయాన్ని వృధా చేయకుండా భక్తి భావాలతో ముందుకు సాగినట్లయితే పెద్దయ్యాక మంచి మార్గంలో నడుచుకుంటారని తెలిపారు. ఈ రోజుల్లో ఎవరిని మోసం చేయాలి అనే వంటి విషయాల పట్ల పుస్తకాలు రాస్తే వాటిని చదవడానికి ప్రజలు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారని, ఆధ్యాత్మిక విషయాలకు సమయం ఇవ్వడం లేదన్నారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. హిందూ ధర్మానికి గొప్ప విశిష్టత ఉందని ప్రతి ఒక్కరు ధర్మం గురించి పాటుపడాలన్నారు. రాజేంద్రనగర్ శ్రీ మాతా పోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో 15 రోజులకు ఒకసారి రాజేంద్రనగర్ శ్రీ మాతా పోచమ్మ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేస్తే ఆధ్యాత్మిక విషయాలను బోధించడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. సన్మాన కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొమిరె గణేష్ , కోశాధికారి రమేష్ మాజీ అధ్యక్షులు జి రాములు సలహాదారులు ఎం యాదమ్మ యాదవ్ డాక్టర్ వి శ్రీరాములు అత్తాపూర్ కు చెందిన డాక్టర్ జగన్మోహన్, దేవాలయ కమిటీ సంయుక్త కార్యదర్శి పీర్లగూడెం వెంకటస్వామి, కార్యవర్గ సభ్యులు పీర్లగూడెం జంగయ్య, జి. వేణుగోపాల్, స్థానికులు ఎం. రాంబాబు యాదవ్, ఈర్లపల్లి యాదయ్య, కిరోసిన్ రాజు, అండాలు, కృష్ణ స్వామీ, సతీష్, భవాని కాలనీకి చెందిన నీలకంఠం, ప్రసాద్ రావు, సంతోష్ కుమార్, డైరీ ఫామ్ కు చెందిన కె. నర్సింహ, దేవాలయ కమిటీ పూజారి రంగస్వామి పంతులు లు పాల్గొన్నారు.

### 13వ ఆధ్యాత్మిక పుస్తకంగా సౌందర్యల హరీ

మన్నె మహాత్మా రావు 13వ పుస్తకంగా సౌందర్యలహరి రాయనున్నారు . ఈ పుస్తకాన్ని ప్రచురించడానికి రాజేంద్రనగర్ శ్రీ మాత పోచమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షుడు దుంబాల ఉమా రెడ్డి ముందుకు వచ్చారు . పుస్తకం ప్రచురించడానికి అయ్యే ఖర్చు అంతా తానే భరిస్తానని సభా వేదిక ముందు ఉమారెడ్డి ప్రకటించారు.



రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న స్థిత ప్రజ్ఞ ఇతర నాయకులు




పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు



జిఓ నెంబర్ 28 ప్రతులను దహనం చేస్తున్న ఉద్యోగులు

# జి.ఓ. 28తో ఉద్యోగుల భవితకు ఉరి

**ప్రజా పాలనలో వెయ్యాలి పాత పెన్షన్‌కి దారి. స్థిత ప్రజ్ఞ... చిన్నరెడ్డిని కలిసి వివరాలు సమర్పించిన రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ.**

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 23 (ప్రభాత ఉదయం: తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గంగపురం స్థిత ప్రజ్ఞ డిమాండ్ చేశారు. పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార కమిటీ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యకులు జిల్లెల చిన్న రెడ్డిని హైదరాబాద్ లోని జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో కలిసి తెలంగాణ లో సి పి ఎస్ రావడానికి కారణాలు వివరించి పాత పెన్షన్ పునరుద్దరణ ఆవశ్యకత పై సంపూర్ణ నివేదిక సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లోని పాఠశాలలు, కార్యాలయాల్లో ఈ రోజు రెండు లక్షల పైచిలుకు %జూా% ఉద్యోగ ఉపాధ్యాయులు %+ూ% 28 ప్రతులను దగ్ధంచేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గంగాపురం స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ..... 2014 లో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఉద్యోగులతో గాని ఉద్యోగ సంఘాలతో కానీ చర్చించకుండానే సీపీయస్ విధానంలోనే కొనసాగిస్తామని 2014 ఆగస్టు 23న జీవో ఎం. ఎస్. నెంబర్ 28 ద్వారా ఉత్తర్వులు ఇచ్చి తెలంగాణ ఉద్యోగుల భవిత కు ఉరి భిగించిదని మండిపడ్డారు. గత ప్రభుత్వం సీపీయస్ విధానాన్ని కొనసాగిస్తూ అగ్రిమెంట్ చేసుకున్న రోజున నిరసనగా ఆగస్టు 23ని ఉద్యోగుల పాలిట చీకటి రోజుగా భావించి బ్లాక్ డే లో భాగం గా %+ూ% 28 ప్రతులను దగ్ధంచేసి నిరసన తెలిపామని, తెలంగాణ లో ప్రజా పాలన రావడం లో ముఖ్యభూమిక పోషించిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరచిన విధం గా సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ప్రజాపాలన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం పాత పెన్షన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యకుడు జిల్లెల చిన్న రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి స్పందిస్తూ....తప్పకుండా పాత పెన్షన్ పునరుద్దరణ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని చిన్నా రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కంట్రీబూటర్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సీతక్కను కలసి ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న గోనే సోలోమన్ రాజ్ తదితరులు

## మంత్రులను కలసి సమావేశానికి ఆహ్వానిస్తున్న తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

హైదరాబాద్, ఆగస్టు23(ప్రభాత ఉదయం): నారాయణగూడ బాప్టిస్ట్ చర్చ్ లో ఈ నెల 27న ఉదయం 9:30 గంటలకు తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనే సోలోమన్ రాజ్ తెలిపారు. ఈ సమావేశానికి రావలసిందిగా రాష్ట్ర మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్, డి. శ్రీధర్ బాబు, హైదరాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డి లను కలసి శుక్రవారం ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## ఈ నెల 28న లచ్చిరాం నాయక్ విగ్రహా ఆవిష్కరణ

బుద్వేల్, ఆగస్టు23(ప్రభాత ఉదయం): జీహెచ్ఎంసీ, పురపాలక శాఖ లో ఇంజనీర్ గా ఉన్నతోద్యోగం చేస్తూ గత సంవత్సరం ఆగస్టు 28వ తేదీన స్వర్గస్థులైన దేపావత్ లచ్చిరాం నాయక్ విగ్రహాన్ని ఆయన స్వగ్రామమైన వీర్లగడ్డ తండాలో అవిష్కరించ నున్నారు. ఈ నెల 28న ఉదయం 10:42 నిమిషాలకు నల్గొండ జిల్లా అనుముల (హాలియా) మండలం, వీర్లగడ్డ తండాలో స్మృతి స్మారక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



దేపావత్ లచ్చిరాం నాయక్



లక్ష్మిగూడలో తనిఖీలు చేస్తున్న మైలార్ దేవ్ పల్లి పోలీసులు

## లక్ష్మిగూడలో పోలీసుల తనిఖీలు

బుద్వేల్, ఆగస్టు 23 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మి గుడా రాజీవ్ గృహకల్ప సముదాయాలలో రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మైలార్ దేవ్ పల్లి పోలీసులు కార్డెన్ సేర్చ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్, సరైన పత్రాలు లేని 27 ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. 34 లీటర్ల లిక్కర్, 12 గ్యాస్ సిలిండర్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# ట్రాఫిక్ పోలీసుల సేవా కార్యక్రమాలు



మైలార్ దేవ్ పల్లి చౌరస్తా లో గుంతలు పడ్డ రోడ్డును సిమెంట్ తో పుడుస్తున్న ట్రాఫిక్ పోలీసులు



దగ్గరుండి గుంతలను పూడ్చి వెయిస్తున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏ ఎస్ ఐ ప్రేమిల



ఆరాంఘర్ చౌరస్తాలో దివ్యాంగున్ని రోడ్డు దాటిస్తున్న ఏఎస్ఐ ప్రమీల



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏ ఎస్ ఐ ప్రేమిల

బుద్వేల్, ఆగస్టు23(ప్రభాత ఉదయం): ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు , చలాన్ లు వేయడానికే పరిమితమైతారనుకుంటే పొరపాటే. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా పనిచేస్తున్న ప్రేమిలా వాహన దారులు ప్రమాదాల బారిన పడకుండా సేవా కార్యక్రమాలను చేస్తున్నారు. మైలార్ దేవ్ పల్లి చౌరస్తాలో రోడ్డుపై గుంతలు ఏర్పడగా శుక్రవారం అటుగా వెళ్తున్న రెడిమిక్స్ వాహనాన్ని ఆపి అందులో నుంచి సిమెంటు తీసుకొని రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను ట్రాఫిక్ సిబ్బందితో పూడ్చివేసి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఇదేవిధంగా మూడు రోజుల క్రితం ఆరాంఘర్ చౌరస్తాలో ఒక వికలాంగున్ని రోడ్డు దాటించి అతను వెళ్లాల్సిన బస్సును ఎక్కించి ట్రాఫిక్ ఏఎస్ఐ ప్రమీల మానవతను చాటుకున్నారు . ఇలాంటి పోలీసులకు సెల్యూట్ చేయాల్సిందే.

## నవ్వులు పూయించిన
# మారుతీనగర్ సుబ్రమణ్యం

రావు రమేష్ కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'మారుతీ నగర్ సుబ్రమణ్యం'లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ భార్య తబిత సమర్పణలో పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు. ట్రైలర్, టీజర్‌తో ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో మంచి అంచనాలు తెచ్చుకున్న ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పటికే అనేక ప్రాంతాలలో సినిమా షోలు స్టార్ట్ అవగా చాలామంది ఈ మూవీని చూసి తమ అభిప్రాయాలు తెలుపుతున్నారు. మధ్య తరగతి నిరుద్యోగికి అనుకోకుండా 10 లక్షలు లభిస్తే ఏం చేశాడనే కథతో రూపొందిన ఈ చిత్రం ఆద్యంతం నవ్వులు పూయించిందని, పెట్టిన డబ్బుకు సరిపోను ఎంటర్‌టైన్ మెంట్ ఇచ్చారని చాలామంది నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా అల్లు అర్జున్ రెఫరెన్సులు వాడిన విధానం సినిమాకే హైలెట్‌గా ఉందని, ఒకటి రెండు సందర్భాల్లో చిరంజీవి పాటలకు రావు రమేశ్ తన డ్యాన్స్‌తో ప్రేక్షకులను థ్రిల్ చేశాడని కామెంట్లు సెడుతున్నారు. అదేవిధంగా పాటలు, బావున్నాయని, ఫస్టాఫ్ వరకు ఓ రీతిలో ఉన్న రావు రామేశ్ పాత్ర డబ్బులు వచ్చాక సెకండాఫ్‌లో మారిన విధానం బావుందని అంటున్నారు. సినిమాలో అక్కడక్కడ లాజిక్‌లు మిస్సయిన నవ్వులకు ఎలాంటి ఢోకాలేదని, ఈ ఏడాది బెస్ట్ కామెడీ చిత్రం ఇదేనని, చాలా రోజుల తర్వాత మంచి వినోదం ఇచ్చారని పోస్టులు పెడుతున్నారు. అతేగాక రావు రమేశ్ చేసిన డ్యాన్స్ క్లిప్పులను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు. సినిమా అంతటినీ రావు రమేశ్ తన భుజాలపై మోస్తూ ఓ రేంజ్‌కు తీసుకెళ్లడాని, భార్యగా చేసిన ఇంద్రజ, కోడుకుగా చేసిన అంకిత్, రమ్య క్యారెక్టర్లు కూడా




బాగా పండాయని చెబుతున్నారు. ముఖ్యంగా.. నా తండ్రి అల్లు అరవింద్, నా అన్నయ్య అల్లు అర్జున్ అంటూ రావు రమేశ్ కొడుకు క్యారెక్టర్ పదే పదే చెబుతూ , సినిమాలో తను ప్రేమించిన అమ్మాయిని ఊహించుకుంటూ పాడుకునే పాటల్లోనూ అల్లు అర్జున్ సూపర్ హిట్ సాంగ్స్ రీ క్రియేషన్ చేసిని విధానం చాలా హైలెట్‌గా ఉందని అంటున్నారు. ప్రతి ఒక్కరూ తప్పక చూడాల్సిందే అంటూ తమ తమ పోస్టులలో రాసుకొస్తున్నారు. వినోదంతో పాటు చక్కటి కుటుంబ విలువలతో తెరకెక్కిన ఈ 'మారుతీ నగర్ సుబ్రమణ్యం' సినిమాను మిస్ చేయవద్దని కోరుతున్నారు.



## మోస్ట్ పాపులర్ నటుడిగా ప్రభాస్
### మీడియా సంస్థ ఆర్మాక్స్ వెల్లడి

ప్రస్తుతం ప్రభాస్ పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ స్టార్ హీరో మరో ఘనత దక్కించుకున్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ విడుదల చేసిన మోస్ట్ పాపులర్ హీరోల జాబితాలో మరోసారి టాప్‌లో నిలిచారు. తాజాగా ఆర్మాక్స్ జులై నెలకు సంబంధించి దేశవ్యాప్తంగా మోస్ట్ పాపులర్ స్టార్‌ల జాబితాను విడుదల చేసింది. ఇందులో ప్రభాస్ అగ్రస్థానంలో నిలిచారు. మే, జూన్ నెలల్లో టాప్ వన్‌లో ఉన్న ప్రభాస్.. జులైలోనూ అదే స్థానంలో ఉన్నారు. కల్కి విడుదల నేపథ్యంలో గత రెండు నెలలుగా ప్రభాస్ పేరు ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చిన సందర్భంగా పలు వీడియోలు ఎక్స్‌లో సందడిగా మారాయి. ఈ నేపథ్యంలో మూడోసారి కూడా ప్రభాస్ టాప్ వన్‌లోనే ఉన్నారు. ఆర్మాక్స్ జులై జాబితాలో విజయ్ రెండులో, షారుక్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నారు. ప్రభాస్ -నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన 'కల్కి' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకువచ్చింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారమవుతోంది.



## ఆచితూచి అడుగులు
### కుర్రాళ్ల గుండెల్లో బాణాలు దింపుతోన్న మహానటి

కీర్తిసురేష్ .. ఆచితూచి అడుగులు వేస్తోంది. అందరు హీరోయిన్స్‌లా కాకుండా ఈ అమ్మడు పాత్రలు చాలా విభిన్నంగా ఉంటాయి. నటనకు ప్రాధాన్యత ఉన్న లను ఎంపిక చేసుకుంటూ దూసుకుపోతోంది మన మహానటి. నేను శైలజ తో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు.. వరుసగా అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది. తెలుగు, తమిళ్ ల్లో లు చేస్తూ ఇప్పడూ హిందీలోకి అడుగుపెట్టడానికి రెడీ అవుతోంది కీర్తిసురేష్. తెలుగు, తమిళ్ భాషల్లో సూపర్ హిట్ సినిమాలు చేసింది. దాదాపు అందరు టాప్ హీరోలతో కలిసి నటించింది ఈ వయ్యారి భామ. ఈ మధ్యకాలంలో ఈ చిన్నది కాస్త గ్లామర్‌గా కనిపిస్తూ అభిమానులకు షాక్ ఇస్తోంది. మహేష్ బాబు హీరోగా నటించిన సర్కారు వారి పాట తర్వాత కీర్తి సురేష్ తన గ్లామర్ తో కవ్వించింది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మ తన అందంతో కవ్విస్తోంది. కీర్తి క్రేజీ ఫోటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. చీరకట్టులో కవ్వించే ఫోజులు ఇచ్చింది ఈ వయ్యారి భామ. ఈ ఫోటోలకు నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు.



## హను-మాన్ హీరో మిరాయ్

'హను-మాన్'తో పాన్ ఇండియా సక్సెస్ అందుకుని, సూపర్ హీరో క్రేజ్‌ని సొంతం చేసుకున్న యంగ్ హీరో తేజ సజ్జా మరో పాన్ ఇండియా మూవీ 'మిరాయ్' తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్-అడ్వెంచర్‌లో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తునారు. శుక్రవారం తేజ సజ్జా పుట్టినరోజు సందర్భంగా 'మిరాయ్' మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. పోస్టర్ విషయానికి వస్తే.. సినిమాలో తేజ సజ్జా పాత్రలోని కరేజియస్ స్పిరిట్‌ని హైలైట్ చేస్తూ పోస్టర్ అద్భుతంగా ప్రజెంట్ చేశారు. పోస్టర్‌లో తేజ సజ్జా మండుతున్న ఐరెన్ రాడ్‌ను పట్టుకుని పైకి చూస్తున్నట్లు టెర్రిఫిక్‌గా కనిపిస్తున్నారు. ప్రమాదకర పరిస్థితిలో చిక్కుకుపోయినప్పటికీ ఇంటెన్స్‌గా వున్నారు. బ్యాక్ డ్రాప్‌లో వెనుక ఒక పురాతన దేవాలయం ఉంది. ఈ పోస్టర్ ప్రేక్షకులని ఆకర్షించడమే కాకుండా.. సినిమాపై భారీగా అంచనాలను పెంచేస్తోంది. తేజ సజ్జా చాలా హార్డ్ వర్క్ చేసి సినిమా కోసం బెస్ట్ ఎఫర్ట్స్ పెడుతున్నారనేది ఈ బర్త్‌డే స్పెషల్ పోస్టర్‌లో స్పష్టంగా తెలుస్తోంది. న్యూ వరల్డ్‌ని క్రియేట్ చేయడంలో డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని నైపుణ్యం ఎలాంటిదో ఇప్పటికే ప్రేక్షకులకు తెలుసు. మరో అద్భుతాన్ని ఆయన సినిమాతో ప్రేక్షకులకు చూపించబోతున్నారని, అత్యున్నత స్థాయి ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమా టెక్నికల్‌గా టాప్ క్లాస్‌లో వుండబోతోందని మేకర్స్ చెబుతున్నారు. తేజ సజ్జ, మంచు మనోజ్ పాత్రలను పరిచయం చేసిన ఫస్ట్-లుక్ పోస్టర్లు, గ్లింప్స్‌లకు ట్రెమండస్ రెస్పాన్స్ రావడమే కాకుండా.. సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పాయి. ఈ కొత్త పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీతో పాటు డైలాగ్ రైటర్ మణిబాబు కరణంతో కలిసి స్క్రీన్‌ప్లే కూడా అందిస్తున్నారు. గౌరహరి సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీ నాగేంద్ర తంగాల ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్. ఈ సినిమాను 8 భాషల్లో 18 ఏప్రిల్, 2డి, 3డి వెర్షన్‌లలో విడుదల చేస్తామని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

## ప్రభాస్‌పై అర్షద్ వార్సీ వ్యాఖ్యలు
### చర్యలు తీసుకోవాలంటూ మంచు విష్ణు లేఖ

కల్కి 2898 ఏడీ' సినిమాలో ప్రభాస్ పాత్ర గురించి తక్కువ చేస్తూ బాలీవుడ్ నటుడు అర్షద్ వార్సీ మాట్లాడిన తీరుపై ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులు స్పందించి ఖండించారు. తాజాగా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ మా అధ్యక్షుడు మంచు విష్ణు ఈ విషయంలో మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కు లేఖ రాశారు. 'కల్కి 2898 పై తన అభిప్రాయాన్ని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అర్షద్ వార్సీ పంచుకున్నారు. అయితే ఈ క్రమంలో ఆయన ప్రభాస్ పాత్ర గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అవి టాలీవుడ్ నటుడు, అభిమానుల మనోభావాల్ని దెబ్బతీసేలా ఉన్నాయని అధ్యక్షురాలు పూనమ్ ధిల్లాన్‌కు రాసిన లేఖలో మంచు విష్ణు పేర్కొన్నారు. 'ప్రతి వ్యక్తికి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కు ఉంది. దాన్ని మేమూ గౌరవిస్తున్నాం. కానీ, అర్షద్ వ్యాఖ్యలు ప్రభాస్‌ను తక్కువ చేసేలా ఉన్నందుకు బాధపడుతున్నాం. సోషల్ మీడియా ఇలాంటి విషయాలు త్వరగా వైరల్ అవుతాయి. ఆ విషయాన్ని అందరూ గమనించాలి. మాటకు చాలా శక్తి ఉంటుంది. అది ఇద్దరి మధ్య బంధాలను బలపరచగలదు, గొడవలూ సృష్టించగలదు. అర్షద్ కామెంట్స్ నెగెటివిటీని తీసుకొచ్చేలా ఉన్నాయి. నటీనటుల మధ్య ఐక్యత, గౌరవం కోసం ఎప్పుడూ ముందుండే లసోసియేషన్ అర్షద్ వ్యాఖ్యలపై స్పందిస్తుందని నమ్ముతున్నాం. మీ మద్దతు కోసం ఎదురుచూస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి కామెంట్స్ చేయకుండా ఆయనకు సూచనలు చేస్తారని ఆశిస్తున్నాం. ప్రాంతాలతో, భాషతో సంబంధం లేకుండా నటీనటులంతా గౌరవంగా ఉండాలని కోరుతున్నాం.

## మాస్ మహరాజ రవితేజకు షూటింగ్‌లో ప్రమాదం



### ఆరు వారాలు రెస్ట్

మాస్ మహారాజ రవితేజకు షూటింగ్‌లో ప్రమాదం జరిగింది. రవితేజ 67 ప్రాజెక్ట్ షూటింగ్ సమయంలో రవితేజకు ప్రమాదం జరుగగా.. అతడి కుడిచేతికి గాయం అయ్యింది. అయితే నొప్పిభరిస్తునే షూటింగ్‌లో పాల్గొన్నాడు రవితేజ. అయితే షూటింగ్ అనంతరం ఈ గాయం ఎక్కువ కావడం వలన చిత్రబృందం ఆయనను ఆస్పత్రికి తరలించారు. రవితేజను పరిశీలించిన వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స చేసి, ఆరు వారాల పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించారు. ఇక రవితేజకు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న అతని అభిమానులు ఆస్పత్రికి తరలివస్తున్నారు. తమ అభిమాన హీరో త్వరగా కోలుకోవాలని వేడుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా హిట్లు లేక సతమవుతున్నాడు రవితేజ. గత ఏడాది రావణసుర, టైగర్ నాగేశ్వర రావు అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి డిజాస్టర్‌లు అందుకున్నాడు. అయితే ఈ ఏడాది కూడా రవితేజకు కలిసి రాలేదు. ఈగల్ అంటూ ఈ ఏడాది ముందుకు వచ్చి ఫ్లాప్ అందుకున్నాడు. ఆ తర్వాత రీసెంట్‌గా మిస్టర్ బచ్చన్ అంటూ మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి మరో ఫ్లాప్‌ను ముటగట్టుకున్నాడు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.